## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే
అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల నుంచి
రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి
మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు
సంప్రదించగలరు
8125972476

క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక




కన్నడ బుల్లితెర నటి

**శోభిత ఆత్మహత్య** 4


EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 సంచిక : 72 | సోమవారం 2 డిసెంబర్ 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 4




# సంక్రాంతి తర్వాత రైతు భరోసా

**రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్**

**రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని వెల్లడి**

తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీనిపై విధివిధానాల ఖరారుకు కేబినెట్ సబ్‌కమిటీ వేశామన్న రేవంత్.. కార్యాచరణపై అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. ఎవరు అడ్డుపడినా రైతు భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు రైతులు నమ్మొద్దని కోరారు. రూ. 16 వేల కోట్ల మిగులుతో తెలంగాణను కేసీఆర్‌కు అందిస్తే, పదేళ్ల తర్వాత రూ.7 లక్షల అప్పులతో రాష్ట్రాన్ని తమకు అప్పగించారన్నారు రేవంత్. ఇండిపెండెన్స్ వచ్చిన తర్వాత ఇన్నేళ్ల కాలంలో ఏ సర్కార్ ఇంత తక్కువ కాలంలో రుణమాఫీ చేయలేదన్న ముఖ్యమంత్రి.. 2018 నుంచి 2023 వరకు ఐదేళ్లలో తీసుకున్న లోన్స్ అన్నీ ఏకకాలంలో తీర్చినట్లు వివరించారు. తెలంగాణకు భారీగా అప్పులు ఉన్నప్పటికీ రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటి వరకు 25లక్షల 35వేల మంది రైతులకు 21,000 కోట్ల రుణాలు మాఫీ చేశామని వెల్లడించారు. రేషన్‌కార్డు లేని వారికి కూడా రుణమాఫీ చేశామన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ నుంచి.. ఇప్పటివరకు రైతులకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని సీఎం తెలిపారు. అలానే రేషన్ కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేస్తామని సీఎం ప్రకటించారు. కొత్త సంవత్సరంలో.. సంక్రాంతి పండగ తర్వాత రేషన్ కార్డులు ఉన్న వాళ్లందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.



# మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వండి

**ఉస్మానియా నూతన ఆస్పత్రి నిర్మాణంపై సీఎం సమీక్ష**

**హైదరాబాద్, డిసెంబర్2 (క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్ నగరంలోని గోషామహల్ స్టేడియంలో కొత్తగా నిర్మించబోయే ఉస్మానియా హాస్పిటల్ పరిసరాల అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉస్మానియా ప్రస్తుత ఆసుపత్రిని అక్కడి నుంచి మార్చి గోషామహల్ స్టేడియంలో కొత్తగా నిర్మించనున్న నేపథ్యంలో సంబంధిత ప్రణాళికలపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆసుపత్రికి ప్రధానంగా మెరుగైన రవాణా వ్యవస్థ ఉండాలని, రహదారుల విస్తరణకు వెంటనే సర్వే పనులను ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆ విషయంలో అన్ని శాఖలతో సమన్వయం కోసం పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ని నోడల్ అధికారిగా నియమించారు. ఆసుపత్రికి ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, కలెక్టర్ అనుదీప్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్యారంటీలు గాలికి..

**అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్**

**విజయోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు**

**భూదందా కోసమే మూసీ ప్రక్షాళన నాటకం**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపాటు**

**కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల**



హైదరాబాద్, డిసెంబర్ 1 (క్విక్ టుడే న్యూస్): అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని గాలికి వదిలేసిందని, ఏడాదైనా ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. 'ఆరు అబద్ధాలు 66 మోసాలు' పేరిట బీజేపీ ఆదివారం చార్జిషీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకిచ్చిన ఒక్క హామీ నెరవేర్చకుండా కాంగ్రెస్ సర్కార్ విజయోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి.. పేదల ఇండ్లను కూలుస్తున్నారని ఆరోపించారు. ఇండ్లు కూల్చకుండా మూసీ ప్రక్షాళన చేసే అవకాశం ఉన్నా.. భూ దందా కోసమే ప్రజలను రోడ్డున పడేస్తున్నారని మండిపడ్డారు. హామీలు అమలు చేయాలని అడిగితే ఎక్కిస్తా.. తొక్కిస్తా.. అని రేవంత్‌రెడ్డి అహంకారపూరితంగా మట్లాడుతున్నారని దుయ్యబట్టారు. జాబ్ క్యాలెండర్ అని గారడీ చేసి ఒక్క ఉద్యోగమూ ఇవ్వలేదని గుర్తుచేశారు. బిల్లులన్నీ పెండింగులో ఉంచి ఏడాది పాలనలో సకల జనులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బూతులు మాట్లాడకుండా వస్తే రేవంత్‌రెడ్డితో హామీల అమలుపై చర్చకు ఎక్కడికి రావడానికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. అర్హులందరికీ రుణమాఫీ చేయకుండానే పూర్తిగా చేశామంటూ ప్రకటనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులను నయవంచన చేశారని మండిపడ్డారు.



# అర్ధరాత్రి కారు బీభత్సం

**బిర్యానీ కోసం బైక్‌పై వెళ్తున్న దంపతులు**

**మద్యం మత్తులో బైక్‌ను ఢీకొట్టిన కారు డ్రైవర్**

హైదరాబాద్, డిసెంబర్2 (క్విక్ టుడే న్యూస్): పీకల దాకా మద్యం తాగి కారుతో రోడ్డెక్కిన ఓ వ్యక్తి బీభత్సం సృష్టించాడు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు అయిన భార్యాభర్తల మృతికి కారణమయ్యాడు. మరో నలుగురు ఆసుపత్రి పాలయ్యారు. హైదరాబాద్‌లోని లంగర్‌హౌజ్‌లో జరిగిందీ ఘటన. పోలీసుల కథనం ప్రకారం.. లంగర్‌హౌస్‌కు చెందిన మోనా ఠాకూర్ (35)కు రెండేళ్ల క్రితం బంజారాహిల్స్‌కు చెందిన దినేశ్ గిరి (38)తో రెండో వివాహం జరిగింది. హైదరాబాద్‌లోని గొల్లబస్తీలో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. మూడ్రోజుల క్రితం గోవా ట్రిప్‌కు వెళ్లొచ్చిన దంపతులు శనివారం రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి వచ్చారు. పిల్లలు బిర్యానీ కావాలని మారాం చేయడంతో రాత్రి 12 గంటల సమయంలో దంపతులు ఇద్దరూ బైక్‌పై బయటకు వచ్చారు. లంగర్‌హౌస్ నుంచి నానల్‌నగర్ వైపు వెళ్తుండగా ఇంద్రారెడ్డి వంతెనపై నుంచి వేగంగా దూసుకొచ్చిన కారు వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఆ తర్వాత మరో రెండు బైక్‌లను ఢీకొట్టి ఈడ్చుకెళ్లింది. అనంతరం రోడ్డు పక్కన నిలిపివున్న ఆటో ట్రాలీని ఢీకొట్టి ఆగింది. కారు బలంగా ఢీకొట్టడంతో ఎగిరిపడిన మోనా అక్కడికక్కడే మృతి చెందగా, దినేశ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. చంచల్‌గూడకు చెందిన మహ్మద్ అబ్బాస్, జీడిమెట్ల సూరారం ప్రాంతానికి చెందిన షేక్ అక్తర్, జూపార్క్ ప్రాంతానికి చెందిన మహ్మద్ జావీద్ తీవ్రంగా గాయపడ్డారు.

# ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్

**నియమించిన నూతన అధ్యక్షుడు ట్రంప్**



వాషింగ్టన్, డిసెంబర్ 1: అగ్రరాజ్యం అమెరికాలో మరో భారత సంతతి వ్యక్తికి కీలక పదవి లభించింది. శక్తిమంతమైన దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) డైరెక్టర్‌గా తన సన్నిహితుడు కాష్ పటేల్‌ను అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేశారు. 'తదుపరి ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్ బాధ్యతలు చేపడతారని గర్వంగా ప్రకటిస్తున్నా. కాష్ ఎంతో తెలివైన న్యాయవాది, పరిశోధకుడు. అవినీతిపై పోరాటం, దేశ ప్రజల రక్షణ కోసం తన కెరీర్‌లో ఎక్కువ కాలం వెచ్చించిన పోరాటయోధుడు' అని ట్రంప్ ఎక్స్‌లో ప్రశ ంసించారు. 44 ఏండ్ల పటేల్ 20 17లో ట్రంప్ హయాంలో యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ డిఫెన్స్‌కు చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా వ్యవహరించారు.

# సీఎం రేసు నుంచి తప్పుకున్న ఏక్ నాథ్ షిండే!

**ఇప్పటికీ తేలని మహారాష్ట్ర సీఎం పంచాయితీ**

**రేపటితో ఉత్కంఠకు తెరపడే అవకాశం**



ముంబై, డిసెంబర్2 :మహారాష్ట్ర సీఎం పదవిపై నెలకొన్న ఉత్కంఠ దాదాపు తొలగిపోయినట్టే. తదుపరి ముఖ్యమంత్రి రేసు నుంచి ఏక్ నాథ్ షిండే తప్పుకున్నట్టు ఆయన మాటల ద్వారా అర్థమవుతోంది! బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా పాటిస్తానని షిండే స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏక్ నాథ్ షిండే ఆపద్ధర్మ సీఎంగా కొనసాగుతున్నారు. ఇటీవల మహాయుతి కూటమి నేతలు కీలక సమావేశం ఏర్పాటు చేయగా, ఉన్నట్టుండి షిండే అనారోగ్యం పేరిట తన స్వగ్రామం వెళ్లిపోవడంతో ఆ సమావేశం జరగలేదు. దాంతో, సీఎం పదవిపై పీట ముడి పడింది. ఆదివారం మీడియాతో మాట్లాడిన షిండే.... సీఎం పదవి అంశంపై స్పందించారు. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై రేపు (సోమవారం) నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. "నేను ఇప్పటికే ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట జవదాటనని బేషరతుగా మద్దతు ఇచ్చాను. మహారాష్ట్ర కోసం వారు ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని తెలిపాను" అని షిండే వెల్లడించారు. అంతేకాదు, షిండే తన అస్వస్థత గురించి తొలిసారిగా మాట్లాడారు. ప్రస్తుతం తన స్వగ్రామం దరే తాంబ్ లో విశ్రాంతి తీసుకుంటున్నానని చెప్పారు.